పత్రికాప్రకటన కాకినాడ, 8.3.2019

ఎన్నికల అభ్యర్వర్లు, రిటర్నింగ్ అధికారుల మధ్య లైజాన్ అధికారులు సమన్వయ వారధులుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు.

శుక్రవరం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా రానున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాకు రానున్న ఎన్నికల పరిశీలకు లైజాన్ సేవలు అందించేందుకు ఎంపిక చేసిన అధికారులతో సమావేశం నిర్వహించి వారి విధులు, అనుసరించాల్సిన వ్యవహార శైలి తదితర అంశాల గురించి సూచనలు జారీచేసి, వాటిని సమర్థవంతంగా నిర్వ ర్తించేందుకు సమాయత్తం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైజాన్ అధికారులు తాము సేవలు అందించే అభ్యర్వర్లు జిల్లాలో సందర్శించినపుడు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలకాలని, వాహనం, బస, ఆహారం తదితర ఆతిధ్య సేవలను లోపరహితంగా అందించాలని కోరారు. అభ్యర్వర్లు కోరే ఎన్నికల పరమైన సమాచారం సత్వరం అందించేందుకు నియోజక వర్గ సమగ్ర సమాచారం సిద్దంగా ఉంచుకోవాలని, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్‌తో కోరిన సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. అభ్యర్వర్ల బస వద్ద ఫోన్, ఇంటర్నెట్, కంప్యూటర్లు, విజిటర్స్ సదుపాయాలతో తాత్కాలిక కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే దేశం వివిధ ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్వర్ల ఆహార అలవాట్లను ముందే తెలుసుకుని, వారికి అనువైన భోజనం అందించేందుకు బస వద్దే కిచెన్, కుక్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. లైజాన్ అధికారులు ఆర్ఓ, అభ్యర్వర్ల మధ్య సంధాన కర్తలుగా ఆత్మవిశ్వాసంతో పనిచేయాలన్నారు. లైజాన్ అధికారులు పాటించాల్సిన, పాటించకూడని అంశాలతో చెక్‌లిస్ట్ జారీ చేస్తున్నామని ఈ అంశాలను కూలంకషంగా అవగాహన చేసుకుని తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో గుడా వైస్‌చైర్మన్ డా.ఆర్.అమరేంద్రకుమార్, కలెక్టరేట్ ఏఓ రామకృష్ణ, లైజాన్ అధికారులు పాల్గొన్నారు.

(ఎన్నికల మీడియా సమాచార కేంద్రం,కలెక్టరేట్)